క్లుప్తంగా

పంటనష్టం వివరాలను అందించాలి

నిజామాబాద్‌రూరల్: రూరల్ నియోజకవర్గంలో శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానతో వరి పంటకు నష్టం వాటిల్లిందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. వెంటనే పంటనష్టం వివరాలను అందించాలని ఆయన అధికారులును ఆదేశించారు. ఈమేరకు శనివారం రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. నేడు ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి నష్టం అంచనాలను కలెక్టర్‌కు సమర్పించాలని, ఏ ఒక్క రైతును విస్మరించరాదని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

యువతకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎన్‌వైకే కార్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నిర్మూన చర్యలపై క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన యువతీయువకులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ సేతు మాధవ్, కోఆర్డినేటర్ శైలి బెల్లాల్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణశాఖ అధికారి సుధాకర్, స్రవంతి, పవన్, హరీష్, లక్ష్మి పాల్గొన్నారు.

పరీక్షలు ప్రశాంతంగా రాయాలి



నిజామాబాద్‌నాగారం: పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం వదిలి, ప్రశాంతంగా రాయాలని సీఐ నరహరి పేర్కొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో గత నెల ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ పాల్గొని, మాట్లాడారు. ఎంఈవో రామారావు, మహేశ్, వేణు, గణేష్, సందీప్, బాబు రావు, ఆసిఫ్, అజయ్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించాలి



నిజామాబాద్‌నాగారం: ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు రక్షించడానికి కృషి చేయాలని పౌర సమాజ సంస్థ ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కన్వీనర్ డాక్టర్ సూరి అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల, మత, భాషల పరంగా విద్వేషాలు రెచ్చగొట్టే వాళ్లకు ఓటు ద్వారా సరైన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నాయకులు నర్రా రామారావు, గైని గంగారాం, జహీర్ బాయ్, షేక్ హుస్సేన్, పులి జైపాల్, కోయెడి నర్సింలు, భాస్కర్, సిద్ధిరాంలు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం హర్షణీయమని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం, మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్‌కు రూ. 800 కోట్లు కేటాయిస్తే బాగుంటుందని, దీనివల్ల రాష్ట్రంలోని మున్నూర్‌కాపులు అభివృద్ధి చెందుతారని అన్నారు. నాయకులు ధర్మపురి సురేందర్, వెంకటేష్, బంటు బాలవర్ధి, శరత్‌కుమార్, ఆకుల చిన్నరాజేశ్వర్, రామర్తీ గంగాధర్, బంటు బలరాం, దారం సాయిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల పరిశీలన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను శనివారం డీఈవో దుర్గాప్రసాద్ సందర్శించారు. ఈసందర్భంగా 9, 10వ తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాలు, పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి పరీక్షలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని తెలిపారు. అనంతరం 10వ తరగతి పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

యథేచ్ఛగా కాలువల కబ్జా

- నగరంలో ఆగని అక్రమార్కుల ఆగడాలు
- పట్టించుకోని అధికారులు

కార్పొరేషన్ రిపోర్ట్



కబ్జాకు గురైన దుబ్బ చౌరస్తా నుంచి కొత్త కలెక్టరేట్‌కు వెళ్లే కాలువ

నిజామాబాద్‌నాగారం: నగరంలో భూకబ్జాదారులు ఆగడాలు ఆగడం లేదు. నగరంలోని భూములనే కాకుండా కెనాల్స్, కాలువలను సైతం కబ్జా చేస్తున్నారు. నగరంలోని నిజాంసాగర్ కెనాల్స్‌కు సంబంధించిన డీ–51 నుంచి డీ–54 వరకు ఉన్న ప్రధాన కాలువలు అన్నీ కబ్జాకు గురయ్యాయి. ప్రస్తుతం ఆ కాలువలు కనిపించడం లేదు. కేవలం మ్యాప్‌లకు మాత్రమే పరిమితం అయ్యాయి. ఇరిగేషన్ అధికారులు కెనాల్స్ మాయం అయ్యాయని తెలిసినా కూడా పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలో ఒకప్పుడు పెద్ద పెద్ద కెనాల్స్, కాలువలు ఉండేవి. ఇప్పుడు అవన్నీ మురుగు కాలువలు మాదిరిగా అయిపోయాయి. మొదట ప్రధాన కాలువలు, కెనాల్స్ పక్కన ఉండే భూములను అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతున్నారు. తర్వాత మెల్లమెల్లగా మట్టిని నింపి కెనాల్స్, కాలువలను ఆక్రమిస్తున్నారు. దీంతో పెద్దపెద్ద కెనాల్స్, కాలువలు సైతం చిన్నపాటి పిల్ల కాలువల మాదిరిగా మారిపోతున్నాయి. అలాగే చిన్న చిన్న కాలువలను సైతం అక్రమార్కులు కబ్జా చేస్తూనే ఉన్నారు.

పర్యవేక్షణ శూన్యం..

పర్యవేక్షణ చేయాల్సిన ఇరిగేషన్, ఇతర అధికారులు ఎవరికి వారు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా కెనాల్స్, కాలువలు మాయం అవుతునే ఉన్నాయి. కనీస పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కమార్కులు యథేచ్ఛగా రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగరంలోని కెనాల్స్, కాలువలు ఆక్రమణకు గురికాకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి చిత్రం..



నగరంలో పగటిపూట భారీ వాహనం

నిబంధనల ఉల్లంఘన

నిజామాబాద్‌నగరంలో ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఎలాంటి భారీ వాహనాలకు అనుమతి లేదు. అయినా నగరంలో ఇష్టారీతిన భారీ వాహనాలు తిరుగుతున్నాయి. భారీ వాహనాలు తిరగడంతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు భారీ వాహనాలను అనుమతించకుండ చూడాలని ప్రజలు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలి





డిచ్‌పల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు.. ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

నిజామాబాద్‌నాగారం/డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్: ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని, వెంటనే ఆమెను విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆయా మండలకేంద్రాలు, గ్రామాల్లో పీఎం మోదీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అలాగే పలు గ్రామాల్లో రోడ్లపై బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈసందర్భంగా పలువు నాయకులు మాట్లాడుతూ.. కవితను వెంటనే విడుదల చేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీజీగౌడ్ తీవ్రంగా ఖండించారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తుండగా కవితను అరెస్ట్ చేయడం తగదన్నారు. ఏదేమైనా ఈ కేసు నుంచి ఎమ్మెల్సీ కవిత నిర్దోషిగా బయటకు వస్తారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ఈడీని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం అక్రమమని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ విమర్శించారు. కవిత అరెస్ట్ అప్రజాస్వామికం అని ఇందల్వాయి జెడ్పీటీసీ గడ్డం సుమనరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె అరెస్టును తీవ్రంగా ఖండించారు.

సమాచారం..

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నిజామాబాద్‌అర్బన్: పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో 22281 మంది పరీక్షలకు హాజరు కాబోతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పగడ్బందీగా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. 141 సిట్టింగ్స్ బృందాలు నియమించామన్నారు. రేపటి నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయనిఅన్నారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు.. మరిన్ని వివరాలకు 9030282993ను సంప్రదించాలన్నారు.

డిచ్‌పల్లి: మండలంలో పదోతరగతి పరీక్షలకు 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో రాజగంగారాం శనివారం తెలిపారు. మండలంలో మొత్తం 1,224 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు.

ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

నిజామాబాద్‌అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం సెమిస్టర్ నాల్గవ మూడవ తరగతులు శనివారం నుంచి ప్రారంభమైనట్లు కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. తరగతులకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులను తీసుకొని రావాలన్నారు. మర్ని వివరాలకు 7382929612ను సంప్రదించాలన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు తత్కాల్‌తో చెల్లించాలి..

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు తత్కాల్ ఫీజుతో చెల్లించాలని డీఈవో దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజును ఈనెల 18నుంచి 21వరకు చెల్లించాలన్నారు. టీఎస్ ఆన్లైన్, మీసేవా సెంటర్లలో పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు 8008403518ను సంప్రదించాలన్నారు.

నేడు చరిత్రకు ఎర్ర తెగులు పుస్తకావిష్కరణ

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఖలీల్‌వాడి న్యూ అంబేడ్కర్ భవన్‌లో నేడు సాయంత్రం 'చరిత్రకు ఎర్ర తెగులు' అనే పుస్తక ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జాతీయ చరిత్ర పుస్తకాల అమ్మకం కూడా ఉంటుందని తెలిపారు.

పీఎం మోదీ సభను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: జగిత్యాల్‌లో ఈనెల 18న నిర్వహించనున్న పీఎం మోదీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారితో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందూరు, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల విజయ సంకల్ప యాత్ర (బహిరంగ సభ) జగిత్యాల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. సభకు ఇందూరు పార్లమెంట్‌లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి లక్ష మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, 400 సీట్లలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తున్నారని ధీమా వ్యక్తంచేశారు. ఇందూరు పార్లమెంట్‌లో అత్యధిక మెజార్టీతో అర్వింద్‌ను మరోసారి గెలిపించుకుంటామన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, కార్పొరేటర్లు, స్రవంతిరెడ్డి, సుక్క మధు, ఎర్రం సుదీర్, ఇల్లెందుల మమతా ప్రభాకర్, నాయకులు, భాస్కర్, మఠం పవన్, హరీష్‌రెడ్డి, నరేష్, హరీష్, పవన్ ముందాడ, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కమిటీలు..



సుభాష్‌నగర్: విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్, గోరక్ష కమిటీల్లో శనివారం పలువురు నూతనంగా బాధ్యతలు స్వీకరించినట్లు ప్రాంత అధ్యక్షుడు భోజనపల్లి నర్సింహామూర్తి తెలిపారు. అంతకుముందు వీహెచ్‌పీ జిల్లా సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ప్రాంత సంఘటన మంత్రిగా ఉన్న ముడుపు యాదిరెడ్డిని సన్మానించారు. అలాగే నూతన ప్రాంత అధ్యక్షులుగా నియమితులైన భోజనపల్లి నర్సింహామూర్తిని సత్కరించారు. ఆయన సమక్షంలో కమిటీల బాధ్యులను ప్రకటించారు. విభాగ్ గోరక్ష ప్రముఖ్‌గా శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులుగా అజ్జ శ్రీనివాస్, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్‌గా అరుణ్ రెడ్డి, జిల్లా సహ కార్యదర్శిగా తాడూరి ప్రవీణ్, జిల్లా గోరక్ష ప్రముఖ్‌గా శివచరణ్, జిల్లా ధర్మచర్య ప్రముఖ్‌గా తేలు శేఖర్ నియమితులయ్యారు. విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, ప్రధానకార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా సహ కార్యదర్శి దాత్రిక రమేష్, కోశాధికారి నాంపల్లి శేఖర్, నగర అధ్యక్షుడు కుడిమల శ్రీనివాస్, రామ చటర్జీ, మహేష్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయ కమిటీ..



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ స్వయంభు శిలాతీర్థ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కాటిపల్లి సాయిరెడ్డి, వైస్ చైర్మన్‌గా పుష్పక్, కార్యదర్శిగా గాదపెల్లి గంగారం, క్యాషియర్ కుమ్మరి సంతోష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులను గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. నాయకులు ఉత్కం శ్రీనివాస్, కనక రవి, వినోద్, కిషోర్ ఉన్నారు.

సంక్షిప్తం

ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం గ్రామంలో గిరిరాజ్ కళశాల ఆధ్వర్యంలో శనివారం జాతీయ సేవాసమితి (ఎన్‌ఎస్‌ఎస్) శిబిరాన్ని ప్రోగామర్ సునిత ప్రారంభించారు. విండో చైర్మన్ శ్రీధర్, ఎంపీటీసీ అంకాల గంగాధర్, వీడీసీ సభ్యులు పోతన్న, సాయిలు గ్రామస్తులకు ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రామంలో ర్యాలీని నిర్వహించారు.

తెయూ(డిచ్‌పల్లి): సాంపల్లి, సాంపల్లి తండాలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ -1, యూనిట్ -4 ఆధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. మూడోరోజు శనివారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామంలో రోడ్లను శుభ్రం చేశారు. సిబ్బంది స్రవంతి, స్వప్న, రాధిక ఉన్నారు.

నియామకం



ఖలీల్‌వాడి: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాశీప్రసాద్ ఆదేశాల మేరకు సైంటిఫిక్ కమిటీ 2023–24 కో– చైర్మన్‌గా ప్రొఫెసర్ డాక్టర్ విశాల్‌ను శనివారం నియమించారు. ఈసందర్భంగా ఆయన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం




మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి బీజేపీ నాయకులు శనివారం భూమిపూజ నిర్వహించారు. సిర్‌పూర్ గ్రామంలోని నవసిద్దులగుట్ట ఆలయంలో షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవికుమార్, నవీన్‌రెడ్డి, నాయకులు వెంకటేష్, భాస్కర్, అరుణ్, కృష్ణ, భూమన్న, నవీన్, నగేష్, సాగర్, పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..




సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు, రావుట్ల, పెద్దవాల్గోట్, సర్పల్లితండాల్లో సీసీ రోడ్ల పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, ఎర్రన్న, బాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, నర్సింగ్, లియాఖత్ అలీ, సురేందర్‌రెడ్డి, నర్సారెడ్డి, భూమయ్య, భాస్కర్, రమేష్, దాసు, సామేల్, ప్రసాద్, గంగారెడ్డి, శివాజీ, సతీష్, లింబాద్రి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ



జక్రాన్‌పల్లి: మండలం కలిగోట్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు కొత్తూరు వేణుగౌడ్ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. హెచ్‌ఎం పురుషోత్తమాచారి, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నులు..



నిజామాబాద్‌నాగారం: శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోటగల్లి ఆర్యసమాజ్(రాధాకృష్ణ విద్యాలయం) విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. సభ్యులు శ్రీనివాస్, రామ్మోహన్, రాజశేఖర్, రజనీకాంత్, సంతోస్, బాలశేఖర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అధ్యాత్మిక చింతనతో మోక్షమార్గం



నిజామాబాద్ రూరల్: అధ్యాత్మిక చింతనతోనే మోక్షమార్గం సిద్ధిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని అశోక్ ఫారంలో వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పుజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మూలమంత్ర వాహనంపై స్వామివారిని ఊరేగించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	66,600	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	61,420		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	40	60	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జీర్నికాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	35	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ప్రేమలు (తెలుగు) - 1.30, 7.30, గామి (తెలుగు) - 4.30, 10.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) - 10.40, భీమా (తెలుగు) - 1.40, 4.30, 7.40 యోధ (హిందీ) - 10.40
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	యోధ (హిందీ) - 10.10, 1.10, 7.10, 10.10, పరతులు పర్రిసాయి - 4.10
స్క్రీన్-2	ప్రేమలు - 4.45, రజాకార్ (తెలుగు) - 10.20
స్క్రీన్-3	గామి (తెలుగు) - 10.25, 7.20 సైతాన్ (హిందీ) - 1.35 లంబసింగి (తెలుగు) - 4.35, బస్తర్ (ది నక్సల్ కథ) 10.30
స్క్రీన్-4	తంత్ర (తెలుగు) - 10.30 బస్తర్ (ది నక్సల్ కథ) 1.25, భీమా (తెలుగు) 4.15, సైతాన్ (హిందీ) - 7.20, 10.30
దేవి	ప్రేమలు (తెలుగు)
నటరాజ్	తంత్ర (హిందీ)
లలితామహల్	భీమా (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)

ఎంఎల్‌హెచ్‌పీ అభ్యర్థులకు ఆర్డర్ కాపీలు?

నిజామాబాద్‌నాగారం: జిల్లా వైద్యారోగ్యశాఖలో ఇప్పటికే ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీకి అధికారులు కౌన్సిలింగ్ ఇష్టారాజ్యంగా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు శనివారం ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాతా గుట్టుచప్పుడు కాకుండా ఆర్డర్‌కాపీలు తయారు చేయించి ఇవ్వడానికి కసరత్తులు చేస్తున్నారు. పోస్టుల భర్తీలో లోకల్ అభ్యర్థులకు కాకుండా నాన్ లోకల్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాతా నియామక ప్రక్రియను ఆపివేయాలి. అలా కాకుండా కౌన్సెలింగ్ నిర్వహించామని చెప్పి, కోడ్‌వచ్చిన తర్వాత ఆర్డర్‌కాపీలు పాత తేదీల్లో తయారు చేయించి పోస్టింగ్‌లు ఇస్తున్నారు.

కలెక్టర్ పరిశీలన..!

సాక్షిలో శనివారం ప్రచురితమైన ఎంఎల్‌హెచ్‌పోస్టుల భర్తీలో అవకతవకలు అనే కథనంపై కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించినట్లు తెలిసింది. కానీ కలెక్టర్‌నే తప్పుదోవ పట్టించారని శాఖలోని ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం. జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 43 పోస్టుల్లో 5మంది డాక్టర్లకు, 18మంది ఆయుర్వేద డాక్టర్లకు, మిగత పోస్టులను బీఎస్సీ నర్సింగ్ అభ్యర్థులకు కేటాయించారని సమాచారం. అయితే పెద్ద ఎత్తున ముడుపులు ఇచ్చిన వారికే ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగులు ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

నాన్‌లోకల్ 5శాతమే..

రెండు రోజుల క్రితం రాత్రి సమయం వరకు ఎంఎల్‌హెచ్‌పీ అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాం. గైడ్‌లైన్స్ ప్రకారం 5శాతమే నాన్‌లోకల్ వారికి ఇస్తున్నాం. ఎన్నికల కోడ్‌వచ్చిన తర్వాత ఆర్డర్ కాపీలు ఇవ్వకూడదు. అయితే ముందుగానే కౌన్సెలింగ్ నిర్వహించినందుకు ఆర్డర్ కాపీలు ఇస్తున్నాం.

– డాక్టర్ సుదర్శనం, డీఎంహెచ్‌వో

టిఫిన్ బైఠక్‌లో ఎంపీ



బాల్కొండ: ముప్కాల్ ఆర్యవైశ్య భవన్‌లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన టిఫిన్ బైఠాక్‌లో నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఆయన టిఫిన్ ఆరగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. నాయకులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, గడ్డం సంతోష్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.